క్లుప్తంగా

వడదెబ్బపై అప్రమత్తం

బొండపల్లి: వడదెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ ఎస్.హరిహరరావు సూచించారు. మండలంలోని జె.గుమడాం గ్రామంలో శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. ఉదయం 10 గంటల తరువాత ఇంటి నుంచి బయటకు రావాల్సి వస్తే వెంట గొడుగు, వాటర్ బాటిల్ తీసుకుని వెళ్లాలని సూచించారు. అనంతరం వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం ఏఓ డి.వెంకటరమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కోడిపందాల శిబిరంపై దాడి

శృంగవరపుకోట: మండలంలో కొత్తకోట గ్రామం శివార్లలో కోడి పందాలు నిర్వహిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు ఎస్.కోట సీఐ వై.మురళీరావు సిబ్బందితో కలిసి శుక్రవారం దాడి చేశారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద రెండు కోడిపుంజులు, రూ.300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

విరిగిన రైల్వే గేటు

గజపతినగరం: పురిటిపెంట సమీపంలో ఉన్న రైల్వే గేటు విరిగిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. రైల్వే అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ గేటు తుప్పుపట్టి పాడైంది. వాహనాల తాకిడికి శుక్రవారం గేటు విరిగిపోయింది. దీంతో రైల్వే అధికారులు ప్రత్యామ్నాయ మార్గాన్ని కల్పించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

రెండు పూరిళ్లు దగ్ధం

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురంలో శుక్రవారం తెల్లవారు జామున జరిగిన అగ్నిప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధమైనట్లు జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కొల్లి రామారావు, కొల్లి ఆదమ్మకు చెందిన ఇళ్లు కాలిపోయాయి. సుమారు రూ.1లక్ష ఆస్తి నష్టం జరినట్లు గుర్తించారు. అగ్నిప్రమాదంపై వీఆర్వోకు సమాచారం అందించినట్లు తెలిపారు.

ఎన్నికల సిబ్బందికి మలివిడత శిక్షణ

శృంగవరపుకోట: ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు అధికార యంత్రాంగాన్ని ఎన్నికలకు సిద్ధం చేసేందుకు పీఓలు, ఏపీఓలకు శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే తొలి విడత శిక్షణ పూర్తి చేసిన అధికారులు నేటి నుంచి రెండో విడత శిక్షణకు సిద్ధమవుతున్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐదు మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు ఈ నెల 13, 15 తేదీల్లో శిక్షణ ఇవ్వనున్నట్టు ఏఆర్ఓ, ఎస్.కోట తహసీల్దార్ కిరణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

గుర్ల: మండలంలోని భూపాలపురం రామాలయంలో సీతారాములు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణంలో హోమాలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

మహిళల కోసం ప్యాడ్ బ్యాంకుల ఏర్పాటు

చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి మండలంలోని ఐతాంవలస, చిన్న ఐతాంవలస గ్రామాల్లో జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సహకారంతో సోషల్ వాలెంటీర్ ప్రాజెక్టు ద్వారా మహిళల రక్షణ కోసం ప్యాడ్ బ్యాంకులు ఏర్పాటు చేశామని ప్రాజెక్టు మేనేజర్ రెడ్డి రమణ అన్నారు. రుతుస్రావ సమయంలో బాలికలు, మహిళలకు శానిటరీ ప్యాడ్‌లను అందించేందుకు ఈ ప్యాడ్ బ్యాంకులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రెండు గ్రామాల్లోని వీధి మూలల్లో ప్యాడ్ బ్యాంకులను ఏర్పాటు చేశామని, అక్కడ నుంచి యువతులు, మహిళలు శానిటరీ ప్యాడ్‌లను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక స్కూల్ హెచ్ఎం రవికుమార్, ఉపాధ్యాయిని రమాదేవి, ఆశయ సంస్థ సభ్యులు మణికంత, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ప్రతీ గడపకు వెళ్లి సంక్షేమాన్ని వివరించండి


బొండపల్లి: చిన్నతామరాపల్లి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు

బొండపల్లి: ప్రతీ గడపకు వెళ్లి ఈ ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరించాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్త, నాయకుడిపై ఉందని ఎంపీపీ చల్లా చలంనాయుడు అన్నారు. మండలంలోని చిన్నతామరపల్లి, దేవుపల్లి గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్నందున గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా బొత్స అప్పలనరసయ్యను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, పార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, మండల కన్వీనర్ పల్లి రఘు, దేవుపల్లి ఎంపీటీసీ రాపాక వెంకటలక్ష్మి, రాపాక సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉంది

- నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశాం
- గంగుబూడిలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కడుబండి, పార్టీ నాయకులు


ఎమ్మెల్యేకి హారతి ఇస్తున్న గంగుబూడి గ్రామ మహిళలు

లక్కవరపుకోట: కుల, మత, వర్గ బేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించాం. ఇచ్చిన హామీలను అమలు చేశాం. కాబట్టే ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్నామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గంగుబూడి గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు, గ్రామస్తులు, మహిళలు, యువత ఆయనకు ఘన స్వాగతం పలికారు. హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ బొత్స ఝన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పదవులు చేపట్టిన ప్రజాప్రతినిధులకు గౌరవం దక్కిందన్నారు. చేసిన అభివృద్ధి పనులను కాలర్ ఎగరేసి చూపించుకునే అవకాశం వచ్చిందన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా గ్రామ సచివాలయ భవనం, వెల్‌నెస్ కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలు దర్శనమిస్తున్నాయన్నారు. నాడు–నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. టీడీపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వలర్క్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ మాట్లాడుతూ.. చక్కటి పాలన అందించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి మరోమారు అవకాశం కల్పించాలని, మే 13 జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌పై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ హరిప్రసాద్, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ దొడ్డు రాంబాబు, వైస్ ఎంపీపీ ఆవాల శ్యామల, పార్టీ నాయకులు సత్యనారాయణ, బైలపూడి అప్పలపాత్రుడు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

● వలంటీర్ల రాజీనామా


గంట్యాడ: మధుపాడలో రాజీనామా పత్రాలను చూపిస్తున్న వలంటీర్లు


శృంగవరపుకోట: సచివాలయ కార్యదర్శికి రాజీనామా పత్రాలను అందజేస్తున్న ధర్మవరం వలంటీర్లు


దత్తిరాజేరు: రాజీనామా పత్రాలను చూపిస్తున్న పెదకాద వలంటీర్లు

గంట్యాడ: మండలంలోని పలు గ్రామ సచివాలయాల పరిధిలో సేవలందిస్తున్న 59 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. గొడియాడ, కితుబర్తి గ్రామాలకు చెందిన 14 మంది, నీలావతిలో 13 మంది, మధుపాడలో 14 మంది, గంట్యాడలో 18 మంది తమ రాజీనామా పత్రాలను కార్యదర్శులకు అందజేశారు.

శృంగవరపుకోట: మండలంలోని ధర్మవరం పంచాయతీ పరిధిలో సేవలందిస్తున్న 24 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. గ్రామ సచివాలయ కార్యదర్శికి శుక్రవారం తమ రాజీనామా పత్రాలను అందజేశారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా నిస్వార్థ సేవలందిస్తున్న తమను కించపరిచేలా ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆరోపణలు చేయడాన్ని నిరసిస్తూ రాజీనామాలు చేసినట్లు చెప్పారు. ఇప్పుడు తమపై ఎలాంటి ఒత్తిడి లేదని, నేరుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని జగనన్నను మరోసారి సీఎంను చేసుకునేందుకు కృషిచేస్తామన్నారు.

దత్తిరాజేరు: మండలంలోని పెదకాద గ్రామానికి చెందిన 14 మంది, విజయరాంపురానికి చెందిన నలుగురు వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ చంద్రకుమారి శుక్రవారం తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వలంటీర్లు రాజీనామా చేయకుండా ప్రచారంలో తిరగరాదని అన్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 52 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు చెప్పారు.

రాజరాజేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు

బొండపల్లి: మండలంలోని దేవుపల్లి గ్రామంలో వెలసిన రాజరాజేశ్వరి ఆలయంలో శుద్ధచవితి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు దూసి శ్రీధర్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించాలి

చీపురుపల్లి రూరల్(గరివిడి): ప్రతీ దివ్యాంగునిలో ప్రత్యేక సామర్థ్యాలు ఉంటాయని, పిల్లల తల్లిదండ్రులు వారిలో సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని ఎంఈఓలు పి.రామారావు, డి.అప్పన్న అన్నారు. గరివిడి మండల విద్యావనరుల కేంద్రం ఆవరణంలోని భవిత కేంద్రంలో శుక్రవారం సమగ్ర శిక్షా అభియాన్-విద్యాశాఖ ఆధ్వర్యంలో చీపురుపల్లి నియోజకవర్గంలోని అన్నీ మండలాలకు చెందిన 3 నుంచి 18 ఏళ్ల వయస్సు గల దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి నాలుగు మండలాల నుంచి 100 మంది దివ్యాంగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల్లిదండ్రులను ఉద్దేశించి ఎంఈఓలు మాట్లాడుతూ.. సమాజంలో జరిగే కార్యక్రమాల్లో దివ్యాంగులను భాగస్వామ్యం చేయాలని, ఇలాంటి కార్యక్రమాలు వారిలో మానసిక ఉత్తేజానికి దోహదం చేస్తాయన్నారు. జిల్లా సహితవిద్య సహ సమన్వయకర్త ఎం.భారతి మాట్లాడుతూ.. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు అనంతరం వైద్యుల నివేదిక ఆధారంగా అర్హులైన వారికి అలిమ్ కో సంస్థ సహకారంతో ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేస్తామన్నారు.

15న ఉపకరణాల ఎంపిక శిబిరం

గజపతినగరం: గజపతినగరం క్లస్టర్ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన దివ్యాంగ పిల్లలకు ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని ఈనెల 15న నిర్వహించనున్నట్లు స్థానిక భవితా కేంద్రం ఐఈఆర్‌టీ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సున్న గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, గంట్యాడ, మెంటాడ మండలాలకు చెందిన దివ్యాంగులు గజపతినగరం భవిత కేంద్రంలో నిర్వహించే శిబిరానికి హాజరుకావాలని కోరారు.

జోరందుకున్న ప్రచారం


వేపాడ: అరిగిపాలెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, తదితరులు


చీపురుపల్లి: అలజంగి పంచాయతీ యలకలపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: ఫ్యాన్ గుర్తు ప్రచారం జోరందుకుంది. మండలంలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. అలజంగి పంచాయతీ ఎలకలపేట గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. అలాగే వంగపల్లిపేటలో పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, చీపురుపల్లి పట్టణంలోని 138వ పోలింగ్ బూత్ పరిధిలో జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా సత్యనారాయణ, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు.

అరిగిపాలెంలో ఇంటింటి ప్రచారం

వేపాడ: మండలంలో అరిగిపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు నేతృత్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్న జగనన్నకు మీ ఆశీస్సులు అందించాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా శ్రీనివాసరావును, ఎంపీగా ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. ప్రతీ ఇంటికి పెద్దకొడుకులా పిల్లల చదువులకు అమ్మఒడి, మహిళలకు ఆసరా, చేయూత, రైతులకు రైతుభరోసా, వంటి పథకాలను అమలు చేయడంతో పాటు సంక్షేమ పాలన అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందిరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, ఎంపీటీసీ రాజీవ్, నాయకులు కండిపల్లి పెదనాయుడు, సింహాచలం నాయుడు, నాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


అరిగిపాలెం నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రవిబాబు

శృంగవరపుకోట: ఫ్యాన్ గాలి వీయాలి. జగన్ రాజ్యం రావాలి. అందుకు మనమంతా సిద్ధం కావాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ కుంబా రవిబాబు కోరారు. వేపాడ మండలం అరిగిపాలెం గ్రామానికి చెందిన పలువురు ఎంపీటీసీ టి.వి.రమణ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రవిబాబు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ఎవరికి ఏవిధమైన సాయం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. జగనన్నను మరోసారి సీఎంను చేసుకునేందుకు మనమంతా సమష్టిగా పని చేయాలని, ఫ్యాన్ గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, సోంపురం సర్పంచ్ ఎం.గంగరాజు, మండల యువజన అధ్యక్షుడు ఉగ్గిన శ్రీను, ఎస్.కోట వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

మెరకముడిదాం: మండలంలోని ఉత్తరావల్లి, గరుగుబిల్లి, సాతాంవలస, భీమవరం, సోమలింగాపురం, భగీరథిపురం గ్రామాల్లో చీపురుపల్లి సీఐ షణ్ముఖరావు ఆదేశాల మేరకు ఎల్.ఆర్.జాత్ ఆధ్వర్యంలో పారామిలటరీ బలగాలు శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. అలాగే బుధరాయవలసలో ఎస్సై బి.లోకేశ్వరరావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని కోరారు.

జామి: ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతూ పలు గ్రామాల్లో పోలీసులు కేంద్ర బలగాలతో కలిసి శుక్రవారం కవాతు నిర్వహించారు. ఆర్.బీ.పురం, జట్టేడివలస, గొడుకొమ్ము, అలమండ గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఓటు హక్కు ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ ఉపేంద్ర, విజయగనరం ఎస్‌డీపీఓ ఆర్.గోవిందరావు, ఎస్సై వీరబాబు ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు.

ఇంటర్‌లో సత్తా చాటిన విద్యార్థులు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. శుక్రవారం విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో పలువురు విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. వారికి ఆయా కళాశాలల అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.

జామి


బి.శైలజ(955) (ఎంపీహెచ్‌డబ్ల్యూ) ఎస్.రమ్య (486) ఎంపీహెచ్‌డబ్ల్యూ

జామి: ఇంటర్మీడియట్ ఫలితాల్లో కుమరాం కేజీబీవీ విద్యార్థులు సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరంతో శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూప్‌లో బి.శైలజ 955 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచింది. సీహెచ్ పావని(947), వి.శ్రావణి(944) మార్కులు సాధించారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూప్‌లో ఎస్.రమ్య(486), ఎం.కోమలి(478), కె.సమీరా(476) మార్కులతో కళాశాల టాపర్స్‌గా నిలిచారు. ఉత్తీర్ణులైన విద్యార్థినులను ప్రిన్సిపాల్ బి.జ్యోతి అభినందించారు.

మెరకముడిదాం


మిత్తిరెడ్డి సాయి శ్రావణి 945 (ఎంపీసీ) అగురు పవిత్ర 453 (ఫస్ట్ ఇయర్ ఎంపీసీ)

మెరకముడిదాం: సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ బైపీసీలో గురాణ భవాని 856, యలకల అనిత 847, కలిశెట్టి లక్ష్మి 840 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. అలాగే గర్భాం ఏపీ మోడల్ స్కూల్‌లో రౌతు భవాని 959 (బైపీసీ), మిత్తిరెడ్డి సాయిసర్వాని 945 (ఎంపీసీ) మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో అగురుపవిత్ర 453 (ఎంపీసీ), తాడ్డి తనూజ 430 (బైపీసీ) మార్కులు సాధించారు. మెరకముడిదాం కేజీబీవీలో పి.నవ్య 740 (సెకండ్ ఎంపీసీ), వి.రమ్య 398 (ఫస్ట్ ఎంపీసీ) మార్కులు సాధించారు.

రాణించిన వివేకానంద విద్యార్థులు

శృంగవరపుకోట: పట్టణంలోని వివేకానంద కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మరోసారి సత్తా చాటారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పి.అమర్‌కుమార్ 463, వై.వరలక్ష్మి 463, సీహెచ్. జితేంద్ర 462, ఎ.కీర్తన 461, ఎ.వెంకటేష్ 461 మార్కులు సాధించారు. బైపీసీలో కె.సత్యకావ్య 434, ఎం.సాయిజ్యోత్స్న 430, కె.ఎర్నిమేఘన 430, డి.సాయిభార్గవి 430 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సంర ఎంపీసీలో జి.శరణ్య 982, పి.ప్రమీల 981, సి.హెచ్.చంద్రశేఖర్ 981, బైపీసీలో పి.సుమలత 982, బి.అర్చన 968 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎం.భాస్కర్ తెలిపారు.


పి.అమర్‌కుమార్ (463 ఎంపీసీ) వై.వరలక్ష్మి (463 ఎంపీసీ) సిహెచ్. జితేంద్ర (462 ఎంపీసీ) కె.సత్యకావ్య (434 బైపీసీ) ఎం.సాయిజ్యోత్స్న (430 బైపీసీ) కె.ఎర్నిమేఘన (430 బైపీసీ) డి.సాయిభార్గవి (430 బైపీసీ)

వేపాడ: మండలంలో బక్కునాయుడుపేట ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఫ్లోరెన్స్ తెలిపారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో వై.హరిప్రియ 896, బైపీసీలో టి.శైలజ 943 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో ఎం.కావ్య 445, బైపీసీలో 409 మార్కులు సాధించారు. అలాగే స్థానిక ఆదర్శ పాఠశాలలో సెకండ్ ఇయర్ ఎంపీసీలో యు.శ్రావణి 955, బైపీసీలో జి.అనూష 959, సీఈసీలో జి.శ్యామల 834, ఎంఈసీలో వి.రేవతి 729 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో ఆర్.కోమలి 434, బైపీసీలో పి.అఖిల 402, సీఈసీలో బి.నిరోక్ష 311 మార్కులు సాధించారు. వేపాడ కేజీబీవీలో సెకండ్ ఇయర్‌లో శతశాతం, ఫస్ట్ ఇయర్‌లో 90శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎస్ఓ కిరణ్మయి తెలిపారు. సీఎస్‌సీలో జి.గాయిత్రి 978, డి.లక్ష్మి 957 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఫస్ట్ ఇయర్‌లో సీఎస్‌సీలో డి.స్రవంతి 470, బి.మానస 459 మార్కులు సాధించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్‌లో బైపీసీలో టి.జయశ్రీ 785, కె.రేణుక 749 మార్కులు, ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో ఎ.భూమిక 409, ఆర్.శ్రీసాయి 389 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.అప్పారావు తెలిపారు.

చీపురుపల్లి


గురాన అను (903 ఎంపీసీ)


తాడ్డి కనకమహాలక్ష్మి(909 సీఎస్ఈ)


జె.ఝాన్సీ (872 ఎంపీసీ)


పి.శ్రావణి (436 ఎంపీసీ)


అమరపు గాయత్రీ (846 బైపీసీ)

చీపురుపల్లి: ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, కేజీబీవీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్‌లో గురాన అను 903 (ఎంపీసీ), అమరపు గాయత్రి 864 (బైపీసీ) మార్కులు సాధించారు. సీఎస్ఈ (ఒకేషనల్) గ్రూపులో తాడ్డి కనకమహాలక్ష్మి 909, పాదిలాపు మౌనిక 907, వందాన అనూష 892 మార్కులు సాధించారు. ఎంఎల్‌టీ విభాగంలో అల్లు రమ్య 960, పోరుపు జోసఫ్ 939, అడపాక సంతోషి 936 మార్కులు సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా.మద్దిలి వినోద్‌బాబు అభినందించారు. కేజీబీవీలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జె.ఝాన్సీ 872, సీహెచ్.వనజ 821 మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో పి.శ్రావణి 436 మార్కులు, డి.రమ్య 433, ఎం.రేవతి 428 మార్కులు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ హైమావతి అభినందించారు.

గజపతినగరం


ఎం.లీలావాణి (966 ఎంపీసీ)

గజపతినగరం: గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 37.16 శాతం, సెకండ్ ఇయర్‌లో 61.4 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రిన్సిపాల్ ప్రకాశరావు పట్నాయక్ తెలిపారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో మంగతుర్తి లీలావాణి 966 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచింది. ఆమెను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.


ఎం.మాధవి (925 ఎంపీసీ) బి.మణి (904 ఎంపీసీ) వి.లత (971 ఎంపీసీ)


వి.భవాని (948 బైపీసీ) రుంకాన గాయత్రి (989 ఎంపీసీ)

దత్తిరాజేరు: స్థానిక కేజీబీవీ నుంచి 33 మంది ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు రాయగా.. అందరూ ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ శివజ్యోతి తెలిపారు. ఎంపీసీలో ఎం.మాధవి(925), బి.మణి(904), ఎస్.భాగ్యలక్ష్మి(898) మార్కులు సాధించారు. అలాగే షికారుగంజి మోడల్ స్కూల్ నుంచి 59 మంది విద్యార్థులు సెకండ్ ఇంటర్ పరీక్షలు రాయగా..54మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఎంపీసీలో వి.లత(971), బైపీసీలో వి.భవాని(948) మార్కులు సాధించారు. అలాగే 38 మంది ఫస్ట్ ఇయర్ పరీక్షలు రాయగా..30 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. విజయనగరంలోని లక్ష్మీగణపతి జూనియర్ కళాశాల విద్యార్థిని రుంకాన గాయత్రి ఎంపీసీలో 989 మార్కులు సాధించింది.

చైతన్య జోరు..

శృంగవరపుకోట: ఇంటర్మీడియట్ ఫలితాల్లో చైతన్య కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కె.మౌనిక (979), కె.జీవిత(975), కె.మమత(974), బైపీసీలో బి.చంద్రిక (972), డి.హైమావతి (962) సత్తా చాటారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎ.మహాలక్ష్మి (455), ఐ.కుమార్(431), బైపీసీలో ఎల్.కోమలి(408), ఎం.జ్యోతి(406)లు ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ సీహెచ్.సూర్యారావు అభినందించారు.


కె.మౌనిక (979 ఎంపీసీ) కె.జీవిత (975 ఎంపీసీ) బి.చంద్రిక (972 ఎంపీసీ) డి.హైమావతి (962 బైపీసీ) ఎ.మహాలక్ష్మి (455 ఎంపీసీ) ఎల్.కోమలి (408 బైపీసీ) ఎం.జ్యోతి (406 బైపీసీ)


డి.శ్రావణి (940) డి.కృష్ణవేణి (937) జి.లలిత (937)

గుర్ల: మండలంలోని కేజీబీవీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 96.4శాతం, మొదటి సంవత్సర ఫలితాల్లో 95 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ జానకి తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఫిజియోథెరపీలో పి.కృష్ణవేణి 473, ఎస్.కావ్య 465, పి.ధనలక్ష్మి 465 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్‌లో డి.శ్రావణి 940, డి.కృష్ణవేణి 937, జి.లలిత 937 మార్కులు సాధించారు. గుర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి ఏడాదిలో 34 శాతం, రెండో ఏడాదిలో 36 శాతం మంది ఉత్తర్ణీత సాధించినట్లు ప్రిన్సిపాల్ సురేష్ తెలిపారు.

పుణ్యగిరి హవా..


జి.మణికంఠ (987 బైపీసీ) జి.తిలోత్తమ (984 ఎంపీసీ) ఎస్.పావని (934 హెచ్ఈసీ)


కె.యోగిని (461 ఎంపీసీ) మట్ట ఎర్నమ్మ (430 బైపీసీ) ఎం.మోహన్‌కుమార్ (452 సీఈసీ)

శృంగవరపుకోట: ఇంటర్ ఫలితాల్లో పుణ్యగిరి విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో జి.మణికంఠ 987 మార్కులు, ఎంపీసీలో జి.తిలోత్తమ 984, హెచ్ఈసీలో ఎస్.పావని 934 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో కె.యోగిని 461, బైపీసీలో మట్ట ఎర్నమ్మ 430, సీఈసీలో ఎం.మోహన్‌కుమార్ 452 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎల్.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ బి.మధుసూదనరావు అభినందించారు.

గంట్యాడ


ఇషిత (937 బైపీసీ) నీలమ 967 ఎంపీసీ మేఘన 926 బైపీసీ

గంట్యాడ: కొఠారుబిల్లి కేజీబీవీ, ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్) విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. కేజీబీవీ విద్యార్థిని ఎం.ఇషిత 937(సెకండ్ ఇయర్ బైపీసీ) మార్కులు సాధించి కళాశాల టాపరుగా నిలిచింది. మోడల్ స్కూల్‌లో సామాంతల నీలిమ 967(సెకండ్ ఇయర్ ఎంపీసీ), పాశల మేఘన 926 (బైపీసీ) మార్కులు సాధించారు.